# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక, ఆగస్ట్, 2017 ₹30

ISSN 2454-4329

# మిసిమి

## ఆగస్ట్ 2017 నెల సూచికలు...


కమ్మతెమ్మెరలు : ఉత్తరాలు ... 5

ధూర్తాఖ్యానం : హరిభద్ర సూరి... 7

సాహితీ విస్మేరం – సినారె : డా. కోడూరు ప్రభాకరరెడ్డి... 18

సింగిరెడ్డి నారాయణరెడ్డితో మధురవాణి : పురాణం సుబ్రహ్మణ్య శర్మ... 27

పద్యం పాతది – ప్రాణం కొత్తది : ఆచార్య బేతవోలు రామబ్రహ్మం... 33

పట్టణం సుబ్రహ్మణ్య అయ్యర్ : ఘట్టమరాజు అశ్వత్థనారాయణ... 38

ప్రపంచ చరిత్ర – ప్రత్యక్ష సాక్షులు – 9 : ము.పా.సా – ఎ.కె.... 43

అట్టమీది బొమ్మలు : ఎన్నార్కె... 50

ధర్మవరం గోపాలాచార్యులు : డా. జె. విజయ్‌కుమార్‌జీ...53

ఆర్యసమాజం – పండిత గోపదేవ్ : దాసరి శివకుమారి... 58

కథకేళి – కేరళ నాట్యరూపకం : కవలం నారాయణ పణిక్కరు... 62

విశ్వగీతి ఒక జలపాతం : ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి... 72

మెరాజ్ ఫాతిమా కవిత్వం : షేక్ ఇబ్రహీం... 76

సంస్కృతంలో ప్రహసన సాహిత్యం : కుర్రా జితేంద్రబాబు... 83

వెన్నెల, బంగారం – వేదిక : రాయవరపు సత్యనారాయణ... 93

చదువు – చదివించు : వంగల హర్షవర్ధన్... 94

చదవండి... : ఎన్నార్కె... 97






ముఖచిత్రం : ఓనం

రెండవ అట్ట : భగత్ సింగ్

మూడవ అట్ట : గురునానక్

నాల్గవ అట్ట : సోహినీ – మహివాల్





# కమ్మతెమ్మెరలు

✧ "...జూన్ నెల **మిసిమి** సంచిక ఆత్రంగా చదివాను. చదువు కూడా ఆకలివంటిదే! పుస్తకం చదవాలి, మనసు కుదుటపడాలి. పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారు బహుముఖ ప్రజ్ఞావంతులు. శ్రీ రావినూతల వారి రచన ఒక పరిశోధనా పత్రం. ముందుమాటలో ఎ.కె. గారు 'మనం సాయంత్రమే సంధ్యవారుస్తాం. వీరు ఉదయాన్నే సంధ్యవారుస్తారు' అనడంలో రావిశాస్త్రి గారి చమత్కారాన్ని వివరించారు. 'అంతా సురాఘటేసరులే – అంతో ఇంతో ఆచమనం చేసేవారే!" అంటాడు శ్రీశ్రీ. శ్రీ పురాణంవారి *ఇల్లాలి ముచ్చట్లు* సర్వాంధ్ర జాతినీ నవ్వించాయి, కవ్వించాయి. లవంగాల ఘాటుతోపాటు మిరియాల కషాయంతో చమత్కార గరంగరాలు పండించారు. *సీత జడ – నీవి* వంటి కథలు కథాసాహిత్యంలో చిరస్మరణీయాలు. సాహిత్యంలో పత్రికారంగంలో తనదైన ముద్రవేసిన కథకుడు. చాలాకాలం జ్ఞాపకం ఉండే రచన. కందుకూరి రామభద్రరావు గారి గురించి పార్వతీశం గారు తమ తాతగారి విశిష్టతను ఆత్మీయంగా వివరించారు. రామభద్రరావుగారిని ఈతరంవారు ఎరుగరు. గాంధేయవాది. జాతీయ భావాలుకల ఆదర్శవంతులు. పెద్దాడ రామస్వామి గారి శిష్యులు. ఆచార్య పెద్దాడ రామస్వామి గారికి భీమవరంలో వీడ్కోలు సభను విస్సాకోడేరు సుహృత్ పరిషత్ వారు ఘనంగా సత్కరించిన సభలో రామభద్రరావు గారు 102 డిగ్రీల జ్వరంతో ఉండి కూడా రామస్వామి గారి గురించి అద్భుతంగా సదస్సుల హృదయాల్లో ఆవిష్కరించారు. 'ఎంత చక్కనిదోయి తెలుగుతోట' వంటి గేయాలు ఎన్నో ఆకాశవాణిలో విరివిగా ప్రసారమయ్యాయి. వారు జీవించిన కాలం త్యాగయుగం. ఎన్నో ఉద్యమాలకు స్వాగతం పలికింది తెలుగు దేశం. స్వరాజ్య ఉద్యమం – నవ్య సాహిత్య ఉద్యమం – గ్రంథాలయ ఉద్యమం – బ్రహ్మసమాజం వారి ఏకేశ్వరో ప్రార్థనా ఉద్యమం వీటన్నిటా రావుగారు పాల్గొని తలమునకలయ్యారు. ఉపాధ్యాయ వృత్తికే గౌరవాన్ని కలిగించారు. ఇది భోగయుగం. చిత్రకళా వైభవం. నాలుగు చిత్రాలు చాలా అందంగా ఉన్నాయి. చైనావారి ముఖాలు అంత అందంగా ఉంటాయా! చిత్రకారుని చారిత్రక నేపథ్యం విశిష్టవంతమైనది. 'ఎరుకల మంత్రసాని' సమాజ సేవ ఈ తరానికి చాలా అవసరం. మేమందరం ఎరుకల మంత్రసాని చేతుల్లో ప్రభవించినవాళ్ళమే! శ్రీమతి భీమమ్మ గారిని అభినందిస్తున్నాను. కాంద్రేగుల వారి వ్యాసం, ము.పా.సా. వారి రచనా – ఇవన్నీ నన్ను ఉత్తేజితుణ్ణి చేస్తాయి. ప్రతి పుటా చదివాను, మురిసిపోయాను. **మిసిమి** లేకపోతే ఏమైపోయేవాడినో!.... "



*– చెరుకువాడ వెంకట్రామయ్య, విస్సాకోడేరు*

✧ "... ఈ **మిసిమి** తో ఇదే చిక్కు. చదవకుండా ఊరుకోనివ్వదు, చదివాక తలపులతో పొట్ట నింపుకున్న కలాన్ని అక్షరాలను ప్రసవించకుండా ఉండనివ్వదు. దీంతో మా చెడ్డ చిక్కొచ్చిపడింది. జూన్ సంచికలోని *మణిపురి నృత్యాలు* వ్యాసంలో విశేషించి నయనార్డువేరి గారి రచన ఎంతో సాధికారంగా ఉంది. పురాణం వారి వ్యక్తిత్వ చిత్రణ ఎన్నో సొగసులను గుమ్మరించింది. హలధర్‌నాగ్ నిజంగా ప్రపంచం గర్వించదగిన భారతీయుడు. 'కళలు – ప్రచురణలు' వ్యాసం చిన్నదే అయినా ఎన్నో విలువల్ని ప్రదర్శించింది. 'పిరమిడ్లది ఏ మతం?' శీర్షిక వ్యాసానికి తగినట్లుగా లేదు. మత ప్రసక్తి ఏక



నారాయణ రెడ్డి

# సాహితీ విస్మేరం - సినారె

- కోడూరు ప్రభాకరరెడ్డి

పల్లవి లేకుండా చరణాలు నడవగలవా? సరిక్రొత్త లోకాలను దర్శించ గలగడం సాధ్యమౌతుందా? ఈ పల్లవి ఎంత స్వార్థపూరితమైనది! తాను మాత్రం క్రొత్తలోకాన్ని చూడడానికి వెళ్ళిపోయి చరణాలను చలనరహితం చేసింది. పల్లెపదాన్ని అలవోకగా కొనగోట పలికించి కులికిన ఆ పల్లవి వెళ్ళిపోయింది – సినారె అనే పల్లవి మనల్ని విడిచి వెళ్ళిపోయింది. అవిశ్రాంతంగా అక్షర తపస్సు చేసిన నిత్యవిద్యార్థి సినారె– ఒక చేత సాహిత్యం మరొక చేత సినిమా జగత్తును ఏకకాలంలో ఏలిన పండితకవి ఆయన. ఏ పని చేసినా సత్సంకల్పం, అకుంఠిత దీక్ష, కఠోరశ్రమ– అన్నిటికీ మించి ఏకాగ్రత ఉన్న అక్షరశిల్పి. వాగ్దేవి ఆయన నాల్కపై నాట్యం చేస్తుంది.

ఆకాశం నుండి భూమికి కవితావెలుగులు ప్రసరింపజేసినవాడు, తెలంగాణా మాగాణం నుండి ఆకసాన నక్షత్రమై ప్రకాశించినవాడు, భూమి పొరలను చీల్చి కవితా జలతరంగమై పొంగినవాడు, కవిత్వాన్ని మానవతా గానం చేసి ఆలపించినవాడు, మానవత్వాన్ని జీవితాచరణగా మలచినవాడు, నిరంతర కవితాధ్యయన సంపన్నుడు సినారె. ఆయన కవిత్వాన్ని అలవోకగా వ్రాసినట్లు అనిపించినా అది వచ్చేది మాత్రం తపస్సు నుండే ! భూమిని చూసినా, కొండను చూసినా, నదిని చూసినా సినారె పొంగిపోతాడు. మనిషిని చూస్తే పువ్వులా విచ్చుకుంటాడు.

'జ్ఞానపీఠ్' పురస్కారాన్ని షష్ఠిపూర్తికి ముందే అందుకున్న చాలా కొద్ది మంది వాగ్దేవీ నందనుల్లో సినారె ఒకరు. సాహితీలోకం ఆయనను ప్రేమతో 'సినారె' అని పిలుచుకుంటుంది. 'కవి సమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణకు 'జ్ఞానపీఠ్' పురస్కారం లభించిన 18 సంవత్సరాలకు ఆంధ్రుల్లో మళ్ళీ ఆ గౌరవం సినారెకు మాత్రమే దక్కింది. అయితే ఈ అవార్డు ప్రకటనానంతరం సినారె హుందాగా, నిగర్వంగా 'ఆంధ్రదేశంలో అర్హతగల ప్రతిభావంతులైన కవులూ, రచయితలూ కనీసం పదిమంది దాకా వున్నారు. 'వారిలో నేనొకడిని అంటూ వారిలో ఎవరికి ఈ అవార్డు వచ్చినా సంతోషించేవాడిని' అని తన వినయౌన్నత్యాన్ని ప్రదర్శించారు.

సినారె నేటి రాజన్న సిరిసిల్ల జిల్లా హనుమాజీపేటలో భాషాయోష జన్మజన్మల పుణ్యఫలంగా 1931 జులై 29న బుచ్చమ్మ, మల్లారెడ్డి దంపతులకు జన్మించారు. వారికి సినారె రెండవ సంతానం. అన్న వెంకటరెడ్డి నాలుగేళ్ళ వయస్సులో ప్రమాదవశాత్తూ మంటల్లో పడి అకాల మరణం చెందగా తల్లి సత్యనారాయణ వ్రతం చేసి సినారెకు జన్మనిచ్చింది. ఈయనకు సత్యనారాయణ రెడ్డి అని నామకరణం చేశారు. కాని పాఠశాలలో ఉపాధ్యాయుడు అటెండెన్స్ రిజిస్టర్‌లో నారాయణరెడ్డి అని వ్రాసుకున్నాడట. అప్పటినుండి ఆ పేరే స్థిరపడింది. ఇంటిపేరు 'సింగిరెడ్డి' కాబట్టి యస్. నారాయణరెడ్డి అని ఉండాలి. కానీ సిరిసిల్లలో



# సింగిరెడ్డి నారాయణరెడ్డితో మధురవాణి

– పురాణం సుబ్రహ్మణ్య శర్మ

మధుర : మిమ్మల్నీ దాశరథినీ ఉద్దేశించి చలంగారు ఎవరీ శ్రావణ భాద్రపదాలు అన్నారు.

సినారె : అవధానాలు చెయ్యకపోయినా మేం జంటకవుల సంప్రదాయాన్ని పాటించాం.. నాకు చలం గారితో పరిచయమయితే లేదు.

మధుర : హైదరాబాద్ వచ్చే యాత్రికులు చూడవలసిన వాటిల్లో 'నారాయణ రెడ్డి' కూడా ఒక ఎజెండా ఐటమ్ అని అనుకోవడం విన్నాను... వండర్స్ ఆఫ్ హైదరాబాద్‌లో మీరు....

సినారె : అదీ ఓ కాంప్లిమెంటే–

మధుర : శివుళ్లా మీరు భక్తజన సులభులని విన్నాను. అందరికీ ఆశ్రయమిస్తారనీ అందరికీ అందుబాట్లో ఉంటారనీ తెలిసింది.

సినారె : నేను సామాన్యుల్లో సామాన్యుడిగా మాన్యుల్లో మాన్యుడినిగా ఉంటా. అది నాకు చాలా ఇష్టం.

మధుర : మీరు చాలా అందమైనవారు...

సినారె : (నవ్వు) నా అందాన్ని నేను మెచ్చుకోవటం బాగుండదు. నా అందాన్ని కన్నా నా కవిత్వాన్ని ఎవరైనా మెచ్చుకుంటే సంతోషిస్తా.

మధుర : మీరు ఆస్తికులా, నాస్తికులా?

సినారె : నేను మూఢనమ్మకాలకూ మూఢాచారాలకూ వ్యతిరేకిని.

మధుర : కవుల్లో మీరూ శేషేంద్ర శర్మగారూ అందగాళ్లని ఒప్పుకుంటారా లేదా చెప్పండి.

సినారె : ఒప్పుకోకపోతే డేంజరు.

మధుర : గిరీశంగారు డాబులరాయుడేగాని మందు పుచ్చుకోరు.

సినారె : నేను డాబులరాయుణ్ణి కాను; మందు పుచ్చుకుంటాను.

మధుర : అన్ని ప్రభుత్వాలతోనూ మంచిగా ఉంటూ అందరికీ ఇష్టంగా నడుచుకోవడం కష్టంగాదూ?

సినారె : మంచివాళ్లతో మంచిగానూ చెడ్డవాళ్లకి దూరంగానూ ఉండమని కదా, మీ అమ్మ నీకు చెప్పింది? నేను చెడ్డవాళ్లతో కూడా మంచిగా ఉంటాను.

మధుర : మీరు కొంత నా పోలికే...

సినారె : నీతో స్నేహంగా ఉండమంటే ఉంటా; దయచేసి పోలికలు తేవద్దు.

మధుర : మీరు సైతం సానులకి భయపడుతున్నారే! సానులు మాత్రం మనుషులు కారా; వారికి మనసుండదా!?

సినారె : నువ్వు సౌజన్యారావు పంతుల్నే బురిడీ కొట్టించావు... నే ననగా యెంత?

మధుర : మీ దగ్గర చదువుకొనుంటే నేను మంచి పండితురాలినయ్యేదాన్ని, అప్పుడు నన్నందరూ డాక్టర్ మధురవాణి అనుండేవారు.... ప్చ్!

సినారె : ఆర్నెల్లు సావాసం చేస్తే వారు వీరవుతారు. నువ్వు డాక్టరువి అయినా కాకపోయినా గురజాడ వారి ముద్దుల బిడ్డవు; ఆయన బ్రెయిన్ ఛైల్డువి.



గయోపాఖ్యానం

# పద్యం పాతది – ప్రాణం కొత్తది

– బేతవోలు రామబ్రహ్మం

తెలుగు సాహిత్యంలో పద్యం చాలా పురాతన కాలానిది. ఛందస్సుపరంగా గణయతి నియమాలలో ఏ మార్పూ లేదు. ఛందస్సులను ప్రస్తరించి కొత్త వృత్తాలను రచించినా దాని చట్రానికీ ఒక నియతి ఉండక తప్పదు. ఈ కోణం నుంచి పద్యంలో ఏ మార్పూ లేదనే చెప్పాలి. ఉండే అవకాశం కూడా లేదు. కాకపోతే ఆ చట్రంలో ఇమిడించే వాక్య విన్యాసాలలో పదప్రయోగాలలో అలంకారాలలో యుగయుగానికీ పద్యం కొత్తదనాన్ని సంతరించుకుంటూనే ఉంది. యుగయుగానికే కాదు, సూక్ష్మంగా పరిశీలిస్తే కవికవికీ కావ్యకావ్యానికీ ఈ మార్పు కనిపిస్తుంది. ఇన్నేళ్ళుగా ఈ కవితారూపం సజీవంగా ఉండటానికి అసలు సిసలు రహస్యాలలో ఇదీ ఒకటి. అయితే ఈ మార్పు కాలవ్యవధి పెరిగేకొద్దీ స్పష్టతరం అవుతూ ఉంటుంది. నన్నయ యుగానికీ శ్రీనాథ యుగానికి మధ్య ఈ మార్పును గుర్తించడం కొంచెం కష్టం కావచ్చుగానీ దక్షిణాంధ్ర యుగంలో పద్యరూపం పొందిన మార్పుని గుర్తించడం తేలిక. అంటే స్పష్టంగా కనపడుతుందని నా అభిప్రాయం. వస్తువు మారడం కూడా దీనికి ప్రధాన కారణం.

ఆధునిక యుగంలో అన్ని మార్పులూ త్వరత్వరగా వస్తున్నాయి. అదే లక్షణం పద్య కవిత్వంలోనూ కనపడుతోంది. దీనికితోడు ప్రధాన స్రవంతిగా సాగుతున్న వచన కవిత్వంలోని నిర్మాణ వ్యూహాలు పద్యకవుల్ని ప్రభావితం చేస్తున్నాయి. వచన కవిత్వాన్ని మూజూడని పద్యకవుల రచనల్లో నిర్మాణ వ్యూహాలు మడికట్టుకునే కూర్చుంటున్నాయి. వాటి ప్రౌఢి వాటి విశుద్ధత ఆ రకం పాఠకుల్ని అలరింపజేస్తున్నాయి. దాని మంచి చెడ్డలను గురించి చర్చించడం ఇక్కడ ముఖ్యం కాదు. అదొక పాయ సాగుతూండగా ఇతర ప్రభావాలకు లోనైన వ్యూహాలు సైతం పద్యప్రక్రియలో కనిపిస్తున్నాయి అనడం ఇక్కడ ముఖ్యం. ఇటీవల రెంటాల శ్రీ వేంకటేశ్వరరావుగారు ఒక వ్యాసం రాస్తూ అనుమాండ్ల భూమయ్యగారి పద్యకావ్యం చలువ పందిరిలో ఇటువంటి నిర్మాణ వ్యూహాలను వెతికి పట్టుకున్నారు. ఇది మరికొందరు పద్యకవుల రచనల్లో కూడా చేయడం మంచి కాలక్షేపం అవుతుందని ఒక సూచన కూడా చేశారు.

నిజమే, పద్యంలో లయను భంగపరచి సాధారణ వాక్యాలను నింపడం అనే ఒక కొత్తదనాన్ని వెంకటపార్వతీశ్వర కవులు ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. గేయ ధర్మమే ప్రాణంగా ఉండే సీసపద్యాలలో కూడా ఆ పనిచేశారు. కానీ అది ఎవరినీ ఆకర్షించినట్టు లేదు. ఇది ఒక తరహా అయితే అభివ్యక్తి రీతుల్లో వచన కవిత్వపు ఆయువుపట్లను పద్యానికి పొదగడం మరొక తరహా. దీన్ని గురించే రెంటాలవారన్నది. భూమయ్యగారి పద్యకాంతుల్లో ఇది పుష్కలంగా కనిపించే శిల్పం. వీరికన్నా ముందు ఈ ప్రయత్నాన్ని ఇంకా దక్షతతో చేసిన ఘనత అబ్బూరి వరదరాజేశ్వరరావుగారికి దక్కుతుంది. బహుశ ఈ కోణం నుంచి వారి కృతుల్ని అనుశీలించడం ఇంకా తరువాయిగానే ఉందేమో.



# పట్టణం సుబ్రహ్మణ్య అయ్యర్

- ఘట్టమరాజు అశ్వత్థనారాయణ

*మైసూరు వాసుదేవాచార్య గారు (1865–1961) సుప్రసిద్ధ కర్ణాటక సంగీత వాగ్గేయకారులు. గొప్ప శాస్త్రీయ గాయకులు. సంస్కృతం, తెలుగు భాషల్లో అమూల్యమైన కీర్తనలు రచించిన ప్రతిభా సంపన్నులు. మద్రాసు మ్యూజిక్ అకాడెమీ ద్వారా 'సంగీత కళానిధి' బిరుదు పొందిన ఘనులు. మద్రాసులోని 'కళాక్షేత్ర'లో ఉంటూ రామాయణానికి సంగీత రూపకల్పన చేసిన ఘనాపాఠీ. నాదబ్రహ్మ త్యాగయ్య గారి శిష్యులైన పట్టణం సుబ్రహ్మణ్య అయ్యర్ శిష్యులు ఈ వ్యాసం 'నాకండ కలావిదరు' (నేనెరిగిన కళాకారులు లోని కన్నడ వ్యాసానికి అనువాదం.)*

నా ఆరాధ్యమూర్తి అయిన గురుదేవుల్ని చూడబోయే ఉత్సాహాతిరేకంలో నాకు ప్రయాణపు బడలిక కానీ, కనీ వినీ ఎరుగని ఊరికి మొదటిసారిగా ఎకాఎకిన బయలుదేరానే అన్న కలవరం కానీ కలుగనేలేదు. ఆరు మూడైనా సరే, అనుకొన్నది సాధించి తీరాలన్న పట్టుదల నాది. చాలా రోజుల్నుంచి ప్రయత్నిస్తున్న ఫలితం త్వరలో లభిస్తుందన్న నమ్మకంతో ముందడుగు వేశాను.

నేను సుమారు ఉదయం పదిగంటలకు తిరువయ్యూరు చేరాను. అప్పటికే మార్తాండుడు నడినెత్తికెక్కి తాండవమాడుతున్నాడు. 'భగభగ మండే ఈ ఎండల్ని సహిస్తూ ఇక్కడ ఎలా బతికేది దేవుడా? నిజంగానే ఈ ఊళ్ళో నా విద్యావ్యాసంగం కొనసాగుతుందా' నా మనస్సులో మెలమెల్లగా గుబులు గూడుకట్టుకోసాగింది. గుండె దిటవు చేసుకొన్నాను. కావేరీ నదిలో ఆనందంగా మునకలువేసి గురుదేవుల దర్శనభాగ్యం పొందాలని గబగబా అడుగులు వేశాను.

మైసూరు నుంచి బయలుదేరేటప్పుడే గురుదేవుల ఇల్లు ప్రణతార్తి హరస్వామి గుడి దగ్గరే ఉందన్న సంగతి తెలుసుకొన్నాను. అందువల్ల గురువు గారి ఇల్లు వెతకటం అంతేం కష్టమనిపించలేదు. కానీ గురువుగారి ఇల్లు దేవళానికి కుడివైపా, ఎడమవైపా అన్న సంగతే మరిచిపోయాను.

దేవాలయం కుడివైపున్న ఓ ఇంటిముందు నిలబడ్డాను. ఏమని పిలవాలి? 'నా అర్థంపర్థం లేని తమిళం గురువు గారికి అర్థమవుతుందా?' అన్న సంకోచంతో భయంభయంగా ధైర్యం కూడగట్టుకొని 'గురువుగారూ!' అని పిలిచాను. మరుక్షణంలోనే తలుపు తెరుచుకొంది.

వాకిలివద్ద ఓ భవ్యమూర్తి సాక్షాత్కరించింది. ఆయన్ను చూడగానే సాక్షాత్తూ పరమేశ్వరుడే నా ముందు నిలిచినట్లయింది. మహాతేజస్వి, స్ఫురద్రూపి, నుదుటి మీద విభూతి రేఖలు, మెడలో రుద్రాక్షమాల. చూడగానే పరిచితమైన ముఖమనిపించింది. ఆయన ఎవరు? ఎక్కడ చూశాను? అన్న సంగతి మాత్రం



జార్ చక్రవర్తి
నికొలస్ II

# ప్రపంచ చరిత్ర - ప్రత్యక్ష సాక్షులు - 9

– ముక్తవరం పార్థసారథి

**1. జార్ చక్రవర్తి హత్య:**

జార్ నికొలస్ II (చక్రవర్తి) పదవీచ్యుతుడైన తర్వాత, రష్యాలో ఒక తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అదే అదునుగా, లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్కులు సెయింట్ పీటర్స్ బర్గ్‌లో అధికారం చేజిక్కించుకొన్నారు. ఆ వెంటనే బోల్షివిక్కులకూ (Reds), వాళ్ల వ్యతిరేకుల (Whites)కూ మధ్య అంతర్యుద్ధం ప్రారంభమైంది. 1918 వసంతకాలం నుండీ జార్‌నూ అతని పరివారాన్నీ ఉరాల్ పర్వతాల వెనక ఎకాటెరిన్‌బర్గ్‌లోని ఇపాటియేవ్ హౌజ్‌లో బంధించారు.

జులైలో వైట్ ఆర్మీకి చెందిన చెక్ దళం ఎకాటెరిన్‌బర్గ్‌ను సమీపిస్తున్నదని సమాచారం రావటంతో, తమ శత్రువులు, జార్‌ను రక్షిస్తారేమోనని సందేహించారు బోల్షివిక్కులు. వాళ్ళ అనుమానాలను బలపరుస్తూ తుపాకీ మోత కూడా వినిపించింది. అంతే. జార్ ఇంకా బతికుండటం తమకు క్షేమకరం కాదని 17 జూలై, 1918 నాటి తెల్లవారుఝామున జార్ నికొలస్ II, ఆయన భార్య అలెగ్జాండ్రినా, వాళ్ళ పిల్లలు ఓల్గా, తాతియానా, అనాస్టాసియా, అలెక్సీలనూ, అనుచరులు యుజీన్ బొట్కిన్, అన్నా డెమిడోవా, అలెక్సీట్రప్, ఇవాన్ ఖారీటోవ్‌లనూ కాల్చి చంపాయి బోల్షివిక్ దళాలు.

గాఢ నిద్రలో ఉన్న రాజు పరివారాన్ని లేపి, మెట్ల కిందికి తీసుకొచ్చి, ఒక గదిలోకి అందర్నీ చేర్చి మూకుమ్మడిగా హత్యచేశారు.

1990లలో, జార్ కుటుంబ సభ్యుల అవశేషాలను కనుగొన్న తర్వాత, జార్ కుమారుడు అలెక్సీ, మరో కుమార్తె బహుశా తప్పించుకుని ఉంటారనుకొన్నారుగానీ, ఆ సమీపంలో ఇద్దరు పిల్లల్నీ సమాధి చేశారని 2007లో తెలిసింది. జార్ అనుచరుడొకడు, చెమాడురా, జబ్బుపడి ఆసుపత్రిలో ఉండటంతో ప్రాణాలతో బతికి బయటపడ్డాడు.



జార్ చక్రవర్తి నికోలస్-ii, రాణి సంతానం

ఉరాల్ ప్రాంతీయ దళానికి చెందిన యూకోవ్ యురోవెస్కీ నాయకత్వంలో జరిగింది జార్ హత్య. రష్యన్ రాజపరివారానికి పహారా కాచిన బృందంలోని ఒక సభ్యుడు పావెల్ మెద్వెడెవ్ ఈ హత్యలకు ప్రత్యక్ష సాక్షి.

**ఇదీ అతని కథనం:**

కొద్దిసేపటికే కమాండెంట్ యురోవెస్కీ (ఇతడు ఎకాటెరిన్ బర్గ్లే Extraordinary Commission for Combating Counter Revolution ముఖ్యుడు), గార్డ్లవద్ద రివాల్వర్లన్నీ తీసుకుని తనకివ్వాలని నన్ను

# అట్టమీది బొమ్మలు

పంజాబ్, సింధ్ ప్రాంతాలలో జనాదరణ కలిగిన నాలుగు విషాదాంత ప్రేమకథలలో 'సోహిణీ మహివాల్' ఒకటి. మిగిలిన మూడు 'శశి పున్ను', 'మీర్జాసాహెబా', 'హీర్ రాంజా'. మొగల్ సామ్రాజ్యం అవతరించిన 18 వ శతాబ్దపు కాలంలో తుల్లా పేరుతో ఒక కుమ్మరి సింధు నదికి పాయగా ప్రవహిస్తున్న చినాబ్ నది ఒడ్డున ఉన్న ఒక చిన్న గ్రామంలో నివసిస్తూ ఉండేవాడు. ఉజ్బెకిస్తాన్ నుంచి వ్యాపారస్తులు ఢిల్లీ వెళ్ళే మార్గ మధ్యంలో ఉంది ఆ గ్రామం. తుల్లా అందమైన లతలను, పువ్వులను కుండలపై చిత్రించి అమ్ముతూ ఉండేవాడు. అతని కుమార్తె సోహినీ అతనికి సహాయపడుతూ ఉండేది. ఆమె చాలా అందగత్తె.

ఉజ్బెకిస్తాన్ నుంచి ఇజ్జత్‌బేగ్ అనే యువకుడు ఢిల్లీ వెళుతూ మార్గమధ్యంలో ఆ ఊరిలో బసచేసి, ఆమెను చూసి, ఆమె అందానికి ముగ్ధడవుతాడు. ఢిల్లీ వెళ్ళే ప్రయాణం మానుకుని ప్రతిరోజు ఆమెకోసం కుమ్మరి బట్టీకి వెళ్ళి కుండలు కొంటూ ఉండేవాడు. ఆ అమ్మాయి కూడా అతనిపై ప్రేమ పెంచుకుంటుంది. తెచ్చిన డబ్బు ఖర్చైపోవటంతో ఇజ్జత్‌బేగ్ తుల్లు వద్దనే సహాయకునిగా పనిచేస్తూ ఆ పనిలో భాగంగా పశువులను మేపడానికి పచ్చికబయళ్ళవైపు తోలుకొని వెళ్ళేవాడు. దీనితో ఆ ఊరి ప్రజలు అతనిని మహివాల్ (పశువుల కాపరి) అని పిలిచేవారు. కుల, మత భేదాలు వారి పెళ్లికి అడ్డంకిగా నిలవటంతో సోహినీ వివాహం మరొక కుమ్మరి యువకునితో జరుగుతుంది. దీనితో మహివాల్ ఆ నదికి ఆవలివైపు గుడిసె వేసుకొని, నిరాశతో జీవించేవాడు. వివాహమైనా ప్రియుని మరువలేని సోహినీ బాగా ఆవచేయబడిన ఒక కుండను నదిలో బోర్లించి, ఈదుతూ ఆవలి ఒడ్డున ఉన్న ప్రియుడిని కలిసేది. సంగతి తెలిసిన సోహినీ ఆడపడుచు ఆ కుండ స్థానంలో అలానే కనిపించే ఓ పచ్చి కుండను ఉంచింది. ఒకనాడు ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలో సోహినీ ఆ కుండను తీసుకొని నదిని దాటడానికి చేసిన ప్రయత్నంలో పచ్చికుండ నీటిలో కరగటంతో పూర్తిగా ఈతరాని సోహినీ నదిలో మునుగుతుంటే చూసిన మహివాల్ ఆమెను రక్షించబోయే ప్రయత్నంలో ఇద్దరూ మరణిస్తారు.



(సోహినీ సమాధి) పాకిస్తాన్‌లోని హైదరాబాద్ నగరానికి 75 కి.మీ. దూరంలో ఉంది. ఇండియా పాకిస్తాన్‌ల మధ్యనున్న పంజాబ్ ప్రాంతంలో ఈ గాథ చాలా పేరుగాంచింది. దీని ఆధారంగా అనేక జానపదగీతాలు, నాటకాలు, సినిమాలు వచ్చాయి. ఈ అమర ప్రేమికులకు రూపమిస్తూ సర్దార్ శోభాసింగ్ 1940 చివరి భాగంలో ఈ చిత్రాన్ని గీశాడు. ఈ చిత్రం దక్షిణ భారతంలో రవివర్మ చిత్రాలతో సమానంగా ఉత్తర భారతంలో మరీ ముఖ్యంగా పంజాబ్, అమెరికా, కెనడా ప్రాంతాలలో అనేకమంది గృహాలను అలకరించటమేకాక, అప్పటి చిత్రకళా విమర్శకుల దృష్టిలో స్వాతంత్ర్యం తరువాత వచ్చిన పది అత్యున్నత చిత్రాలలో దీనిని ఒకటిగా భావించారు. ఇప్పటికీ పంజాబ్‌లో మీరు ఏ మధుశాలకు వెళ్ళినా ఈ చిత్రం యొక్క నకలు కనిపిస్తుంది.

శిఖ్ఖు మత స్థాపకుడైన గురునానక్ 1469 వ సంవత్సరం, ఏప్రిల్ 15 వ తేదీన లాహోర్ ఇప్పటి పాకిస్తాన్‌లో జన్మించాడు. జన్మించింది హిందూ కుటుంబమైనా అప్పటికే హిందు ముస్లింల మధ్య నిత్యం కలహాలు జరగటంతో విసిగిపోయిన గురునానక్ 'హిందువు లేదు, ముస్లిం లేదు, నిజంగా ఉన్నవాడు మనిషి ఒక్కడే' అనే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Misimi+August+2017**

* * *